2 లో..



ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 23 నవంబర్ 2025 పేజీలు : 14



# జిల్లా పరిషత్ ఆకస్మిక తనిఖీ.

## సీఈవో శోభారాణి.

**ఆలేరు నవంబర్ 22 ప్రజా జ్యోతి.**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సీఈవో శోభారాణి ఆకస్మిక తనిఖీ చేసి రాబోవు పంచాయితీ ఎలక్షన్లో చేయవలసిన పనులను సమీక్షించారు. సక్రమంగా నిబంధనల మేరకు ఏర్పాటుకు సిద్ధం కావాలని ఎన్నికల పనులని అత్యంత జాగ్రత్తగా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అనురాధ దేవి, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంస్య విగ్రహాల ప్రారంభం

- సర్వేల్ గురుకుల పాఠశాలలో..
- ఈనెల 23న దివంగత ప్రధాని పీవీ నరసింహారావు పాఠశాల స్థల దాత మద్ది నారాయణ రెడ్డిల కాంస్య విగ్రహాల ప్రారంభం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పీవీ కూతురు ఎమ్మెల్సీ సురభివాని దేవిలు హాజరు
- సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు
- నేడు శాకోపశాకలుగా విస్తరించిన గురుకుల పాఠశాలలు

3 లో..




# సాగర్ సందర్శించిన తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ సెక్రటరీ మెంబర్

**నాగార్జునసాగర్, నవంబర్, 22:ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ ను శనివారం తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ సెక్రటరీ మెంబర్ పంచాక్షరీ కుటుంబసమేతంగా సందర్శించారు. సాగర్ లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి పెద్దఊర ఇన్చార్జి తాసిల్దార్ శ్రీదేవి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు బుద్ధ వనాన్ని సందర్శించి బుద్ధుని పాదాలు వద్ద పుష్పాంజలి ఘటించార ు. బుద్ధ వనంలోని బుద్ధ చరితవనం, జాతకవనం , ధ్యానవనం, స్తూప వనాలను సందర్శించిన అనంతరం మహా స్తూపం సమావేశ మందిరంలోని బుద్ధ వనం విశేషాలను తెలిపే వీడియోను వీక్షించారు. మహాస్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన వీరిచే బుద్ధ జ్యోతిని వెలిగించి బుద్దవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. తర్వాత తెలంగాణ రాష్ట్ర టూరిజం లాంచీలో నాగార్జున కొండను అక్కడ పురావస్తు మ్యూజియంని పునర్ నిర్మిత కట్టడాలైన సింహాళ విహారం, మహాస్తూపం, అశ్వామేద యజ్ఞశాల మొదలగు వాటిని సందర్శించారు



# మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం




2 లో..

# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

## ఆర్థికంగా మహిళలను ప్రోత్సహించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## ఇందిరమ్మ చీరల పంపిణీ, సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేత

**చిట్యాల నవంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

తెలంగాణలో ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీర అందజేస్తాం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నాడు చిట్యాల మండల కేంద్రంలోని బిఆర్ పంక్షన్ హాల్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ కార్యక్రమం లో ఆయన పాల్గొని మహిళలకు చీరలు అందజేసి మాట్లాడుతూ కొద్దిగా ఆలస్యమైనా తెలంగాణ ఆడబిడ్డలకు మంచి నాణ్యమైన చీరలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని 18 సంవత్సరాలు నిండిన ప్రతీ తెలంగాణ ఆడబిడ్డకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని గతపాలనలో, ప్రాజెక్టుల పైనే కాకుండా చీరలపై కూడా దోపిడి చేసి 8లక్షల కోట్ల అప్పుచేసి రాష్ట్రాన్ని దోచుకున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, 200 యునిట్ ల వరకు ఫ్రీ కరెంట్, కాకుండా మహిళకు వడ్డీలేని రుణాలు కూడా ఇస్తున్నామని ఆర్థికంగా మహిళలను ప్రోత్సహించడం మన ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 27 మందికి సీఎంఆర్ఎఫ్,40 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శ్రీనివాస్ రావు, మార్కెట్ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, చిట్యాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ఇన్చార్జి ఎమ్మార్వో విజయ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, కందిమల్ల శిశుపాల్ రెడ్డి, డిపిఎం మోహన్ రెడ్డి, ఏపీఎం శ్రీదేవి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి నమాజీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల పార్టీ



అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పిషాటి భీష్మారెడ్డి, అంతటి నరసింహ, మారగోని ఆంజనేయులు గౌడ్,జడల చిన్న మల్లయ్య, ఎద్దులపూరి కృష్ణ, జనగాం రవీందర్ గౌడ్, కోనేటి యాదగిరి, సూర్కంటి సత్తిరెడ్డి,అద్దెల లింగారెడ్డి, కొంపెల్లి వెంకట్ రెడ్డి,బెల్లి సత్తయ్య, ఏర్పుల పరమేష్, యాకారి లింగస్వామి, బొబ్బలి రాంరెడ్డి,గోలి గణేష్, జానయ్య, రామచంద్రం, కొసనం అశోక్,సల్ల రాజు, కళ్ళెం నరసింహ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడంలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాల చే రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తాం

## పైలెట్ పద్ధతిలో ముందుగా నల్గొండ జిల్లాలో వీటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం

## తక్షణమే స్థలాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని ఆదేశించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ నవంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తెచ్చిదిద్దాలన్న సంకల్పంతో మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, బస్సులు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ ద్వారా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేందుకు చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే రైస్ మిల్లుల కొరతను దృష్టిలో ఉంచుకొని మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లులను నిర్వహించే బాధ్యతను కూడా వారికి అప్పగించాలని ఆలోచించినట్లు తెలిపారు.ప్రభుత్వమే మహిళా సంఘాలకు రుణం మంజూరు చేసి ఆర్ అండ్ బి శాఖ ద్వారా రైస్ మిల్లులు నిర్మిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. శనివారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదీత్య భవన్లో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీకార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయడంలో భాగంగా రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పైలెట్ పద్ధతిన నల్గొండ జిల్లాలో మహిళల చేత రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తామని, జిల్లాలో రైస్ మిల్లుల కొరతను ఈ విధంగా తీరుస్తామని ,ఇందుకుగాను వారికి ముందుగా రుణాలు అందజేసి రైస్ మిల్లులను వారే నిర్వహించుకునేలా దానిపై వచ్చే లాభం ద్వారా ప్రతినెల తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేలా, తద్వారా లాభం పొందే విధంగా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన స్థలాలను చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి



దృష్టికి తీసుకువెళ్లి వచ్చే క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రైస్ మిల్లులు ఏర్పాటు చేసే విషయంపై చర్చించి నిర్ణయం తీసుకునేలా చూస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కు ఉచిత బస్సు సౌకర్యాన్ని, బస్సులను వారే నిర్వహించుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల కేటాయింపు, బడి పిల్లల యూనిఫామ్ లు కుట్టే బాధ్యత అప్పగించామని, దీని ద్వారా మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారి నిలబడినమే కాకుండా, కుటుంబాలను పోషించుకుంటూ ఆదాయం ఆర్జించవచ్చని తెలిపారు. మహిళలు స్వయంకృషితో పైకి వచ్చేందుకు పెట్రోల్ పంపులు కేటాయించామని, నల్గొండ జిల్లాలో రద్దీ ప్రాంతంలో ఎస్ఎల్బీసీలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు ద్వారా ప్రతినెల 10 లక్షల ఆదాయం పొందడానికి అవకాశం ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆత్మగౌరానికి తగ్గట్టుగా మహిళా సంఘాల కే కాక రాష్ట్రంలోని మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేస్తున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా మంత్రివర్గం చీరల డిజైన్ కు ఏడాది పాటు ఆలోచించి మంచి నాణ్యమైన చీరలను మహిళలకు ఇస్తున్నామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి చీరలకు గాను, ప్రస్తుతం 65 లక్షలు రావడం జరిగిందని ,మరో 35 లక్షలు రాగానే పట్టణాలలోని మహిళలకు పంపిణీ చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నల్గొండ జిజిహెచ్, మెడికల్ కళాశాలలు ఎంతో అభివృద్ధి చేశామని, జిజిహెచ్ లో ప్రతినెల 800 డెలివరీలతో పాటు, అత్యాధునిక శస్త్ర చికిత్సలు కూడా చేస్తున్నారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 5 నుంచి 10 లక్షల పెంచామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, తాను సొంత నిధులతో ఏఎంఆర్పి కాలువలను బాగు చేయించానని, మహిళలు పిల్లల్ని బాగా చదివించుకోవాలని, వారు కుట్టుమిషన్ ల ద్వారా శిక్షణ పొందేందుకు, ఇతర నైపుణ్యాల అభివృద్ధి కోసం న్యాక్ ద్వారా భవనాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే పనులు పూర్తయితాయని, మహిళలు స్వయం ఉపాధి పొందడానికి ఇవి ఎంతగానో



ఉపయోగపడతాయని అన్నారు. వచ్చే 3 సంవత్సరాల్లో నల్గొండ నియోజకవర్గంలో పదివేల ఇండ్లు కట్టించేందుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా 29 వేల కోట్ల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లపై ఖర్చు చేయడం జరుగుతున్నదని, 400 కోట్లతో నల్గొండ జిల్లాలో డబుల్ రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట చేస్తున్నదని, ఇందులో బాగానే మంచి నాణ్యమైన చీరలను మహిళలకు పంపిణీ చేస్తున్నామని, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు, బస్సు నిర్వహణ వంటి సౌకర్యాలు కలగజేసామని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఇందిరా మహిళల శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల చీరలు ఇస్తున్నామని, ఇవి మంచి సిల్క్, కాటన్ చీరలని, సిరిసిల్లలో తయారైనవని, అర్హులైన ప్రతి ఒక్కరికి చీర అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలు గ్రామాలలో నిర్వహించే సమావేశాలలో ఆర్థిక అంశాల తో పాటు, సామాజిక అంశాలను కూడా చర్చించాలని, ఏదైనా కొత్త ఆలోచనలతో ముందుకు వస్తే ఆర్థికంగా సహాయం చేసి మహిళలు బాగుపడేందుకు సహకారం అందిస్తామని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంతకుముందు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి జిల్లా మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ తో పాటు, నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి రెండు కోట్ల 20 లక్షల రూపాయల విలువచేసే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ హఫీజ్ ఖాన్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బియ్యం పంపిణీ.




ఆలేరు నవంబర్ 22 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల చౌడబోయిన బురయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను బిర్లా ఫౌండేషన్ చైర్మన్ బిర్లా అనిత శనివారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చౌడబోయిన మహేష్, మండల కార్యదర్శి సురేష్, యూత్ అధ్యక్షుడు రాజు, ఐలయ్య, అశోక్ ,మహేష్ ,కనకరాజు ఉపేందర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత.



ఆలేరు నవంబర్ 22 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మరణించిన పోతార మల్లయ్య, చౌడబోయిన బుర్రయ్య కుటుంబ సభ్యులను శనివారం మాజీ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసయ్య ,కనకయ్య ,చంద్రయ్య ,ఎల్లయ్య, అంజయ్య ,సుధాకర్ ,యాదగిరి ,అంజయ్య, స్వామి ,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడెంటి కార్డులు దుస్తులు పంపిణీ.

సుదగాని ఫౌండేషన్ డైరెక్టర్ రామదాసు.

ఆలేరు నవంబర్ 22 ప్రజా జ్యోతి.
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సుధా గాని ఫౌండేషన్ డైరెక్టర్ సుదగాని రామదాసు ఐడెంటి కార్డులు మరియు క్రీడా దుస్తులు శనివారం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి సిద్ధతో చదువుకొని మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మంచిర్యాంకులు సాధించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ , ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్, విశ్వరూపం, భవాని ,మల్లేశం, ఫారుక్ రమేష్, నరేష్ రాము విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# కాంస్య విగ్రహాల ప్రారంభం

### సర్వేల్ గురుకుల పాఠశాలలో.. ఈనెల 23న దివంగత ప్రధాని పీవీ నరసింహారావు పాఠశాల స్థల దాత మద్ది నారాయణ రెడ్డి ల కాంస్య విగ్రహాల ప్రారంభం

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పీవీ కూతురు ఎమ్మెల్సీ సురభివాని దేవిలు హాజరు

### సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు

### నేడు శాకోపశాకలుగా విస్తరించిన గురుకుల పాఠశాలలు

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 22, (ప్రజాజ్యోతి) :

గురుకుల పాఠశాలలకు నాంది పలికిన నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత ప్రధాని పీవీ నరసింహారావు, పాఠశాలకు స్థలంతో పాటు భవనాలను నిర్మించి ఇచ్చిన స్థల దాత మద్ది నారాయణరెడ్డి ల కాంస్య విగ్రహాలను సర్వేల్ గురుకుల పాఠశాలలో ఈనెల 23న ప్రారంభించనున్నట్లు సర్వేల గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం (అల్యూమిని అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. విగ్రహాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, కుమారుడు ప్రభాకర్ రావు, మద్ది నారాయణరెడ్డి కుమారుడు మాధవరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అల్యూమిని అసోసియేషన్ సభ్యులు హాజరవుతున్నారు.







పీవీ నాటిన మొక్క.. సర్వేలు గురుకులం

54 ఏళ్ల క్రితం పీవీ నరసిం హారావు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 23 నవంబర్ 1971 లో సర్వేల్ గ్రామంలో గురుకుల పాఠశాలలకు నాంది పలికారు. నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లా, నేడు యాదాద్రి భువనగిరి జిల్లా లోని సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో భూదానోద్యమ నాయకుడు మద్ది నారాయణరెడ్డి తన 46 ఎకరాల భూమిని పాఠశాలకు కేటాయించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కావలసిన భవనాలను నిర్మించి గురుకుల పాఠశాల కోసం ఉచితంగా దానం చేశారు. దీనితో ముఖ్యమంత్రిగా పీవీ నరసింహారావు సర్వేలు గ్రామంలో గురుకుల పాఠశాలను ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని చదువులో చురుకైన విద్యార్థులను ఎంపిక చేసి ఈ గురుకుల పాఠశాలలో ప్రవేశం చేశారు. నాడు ప్రవేశపెట్టిన ఈ గురుకుల పాఠశాలలో ఉన్నతమైన ఫలితాలను చూసి మరో రెండు పాఠశాలలను ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాలలు, కళాశాలలో శాకోప శాఖలుగా విస్తరించి నేడు విద్యావ్యవస్థకి వన్నెతెస్తున్నాయి. సర్వేలు గురుకుల పాఠశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, సాఫ్ట్వేర్ తో పాటు అనేక ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్నారు. టీజీపీఎస్సీ చైర్మన్గా పనిచేస్తున్న ఐఏఎస్ బుర్ర వెంకటేశం, ఇప్పటికే డిజిపిగా పనిచేసి రిటైర్మెంట్ అయిన ఐపీఎస్ మహేందర్రెడ్డి, ఆర్టీసీ ఎండిగా పనిచేస్తున్న నాగిరెడ్డి లు, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ లతో పాటు అనేక మంది వివిధ రంగాలలో దేశ విదేశాలలో సేవలు చేస్తున్నారు.

### 18 కోట్లతో నూతన భవనాల నిర్మాణం

గురుకుల పాఠశాలను ప్రారంభించిన తర్వాత నాటి భవనాలు శిథిలావస్థకు చేరడంతో గత ప్రభుత్వం 18 కోట్ల రూపాయలను కేటాయించి నూతన భవనాలను నిర్మాణం చేసింది. ఆ భవనాలను గత సంవత్సరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. 2019లో పీవీ నరసింహారావు మద్ది నారాయణరెడ్డిల సిమెంట్ తో తయారుచేసిన విగ్రహాలను గత ప్రభుత్వంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రారంభించారు. వాటి స్థానంలో నేడు గురుకుల పూర్వ విద్యార్థులు కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు.



# విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి,సృజనాత్మకత శక్తిని వెలికి తీయాలిఃమోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల

**నిడమనూరు,నవంబర్ 22(ప్రజాజ్యోతి)ః**

విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి,సృజనాత్మకత శక్తిని వెలికి తీయాయడానికి చెకుముకి సైన్స్ ఉపయోగపడుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల అన్నారు.శనివారం నిడమానూరు మోడల్ స్కూల్లో పిఎం శ్రీ స్కూల్స్ ,ఏక్ భారత్ శ్రేస్ట్ భారత్ కార్యక్రమాన్ని పాఠశాలలో చాలా ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పిల్లలు వివిధ రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేషధారణను ధరించి సాంస్కృతిక కార్యక్రమాలను






ప్రదర్శించారు.అదేవిధంగా పాఠశాలల్లో ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులు చాలా ఉత్సాహంగా వివిధ రకాల వంటకాలను స్వయంగా తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించగా ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు ,విద్యార్థిని ,విద్యార్థులు ఆ వంటకాలను రుచి చూసి వారిని అభినందించారు.ఈ కార్యక్రమం ఇన్చార్జెస్ సయ్యద్ ,సలీం పిజిటి ఇంగ్లీష్, పి.ఏడుకొండలు పిజిటి తెలుగు ఆధ్వర్యంలో నిర్వహించారు.అదేవిధముగా మండల స్థాయిలో నిర్వహించిన




చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుపొందిన28వ తారీఖున జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది.వారిని ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి నిర్మల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాడిమట్ల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**మోత్కూర్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలలోని పాడిమట్ల గ్రామంలో రచ్చబండ వద్ద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ఒక ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని, గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర మరింత పెరగాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము అని అన్నారు గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన చీరలు నాసిరకమని ఈసారి ఇచ్చిన చీరలు న్యాన్యతమైన చీరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను, అభివృద్ధి సూచనలను రచ్చబండ వేదికపై ఉంచారు. అధికారులు ప్రభుత్వం అందిస్తున్న వనరులు, రుణసౌకర్యాలు, వికాస శిక్షణల గురించి వివరించి, మహిళలు సమాఖ్యల ద్వారా మరింత శక్తివంతంగా మారే దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళ నాయకులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



**చిట్యాల నవంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా, మిర్యాలగూడ కి చెందిన నకిరేకంటి కౌశిక్ శనివారం తెల్లవారుజామున హైదరాబాదు నుండి మిర్యాలగూడ కు టీ ఎస్ 05 యాప్ కె 9990 నెంబర్ గల బైక్ పై వెళ్తుండగా చిట్యాల మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 65 పై శ్రీపతి ల్యాబ్ సమీపంలో అతివేగంతో రావడంతో బైక్ అదుపుతప్పి చెట్టుని ఢీకొట్టడంతో బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. మృతుని తల్లి నకిరేకంటి సంతోష్ కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## కిషోర బాలికలకు బాల్యవివాహాలపై అవగాహనః

నిడమనూరు, నవంబర్ 22(ప్రజాజ్యోతి)ఃకిషోర బాలికలకు బాల్యవివాహాలపై అనుముల ఏసిడిపివో సువర్ణ అవగాహన కల్పించారు.శనివారం తుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోర బాలికలకు బాల్యవివాహల పై అవగాహన కల్పించారు



. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి , చైల్డ్ అబ్యూస్ గురించి పౌష్టిక ఆహారం పై అవగాహనా కల్పించారు .ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఫరీదా బేగం ,హైస్కూల్ ఇంచార్జ్ సైదిరెడ్డి, స్కూల్ టీచర్ ఎం. నాగమణి తదితరులు,పాల్గొన్నారు.

# ఆటో బోల్తా వ్యక్తి మృతి

## భర్త మరణం పై భార్య అనుమానం

చిట్యాల నవంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, పెద్దకాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన ఉన్న కాలువలో ఆటో బోల్తా పడి అంతటి సీనయ్య(39) మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం చిట్యాల మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన మృతుడు ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నాడు బ్రతుకుతెరువు కోసము ఐదు రోజుల నుండి తన అత్తగారు గ్రామము చండూరు మండలం బంగారుగడ్డ గ్రామానికి వెళ్లి అక్కడ అద్దెకు ఇంట్లో ఉంటూ ఆటో నడుపుకుంటూ భార్యా పిల్లలతో కొనసాగిస్తున్నారు.శుక్రవారం నాడు మృతుడు తన భార్యతో మునుగోడుకు ఆటో కిరాయికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్ళినాడు రాత్రి వరకు ఇంటికి రాలేదు అని ఫోన్ చేసిన ఎలాంటి సమాధానం రాకపోయేసరికి తన తోటి కోడలైన విజయకు ఫోన్ చేసి అడగగా మృతుడు ఫోన్ చేయలేదని చెప్పారు శనివారం నాడు చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో కాలువలో ఆటో తో సహా మృతుడు పడి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతిడి బంధువులకు విషయం చేరవేశారు మృతుడి అన్న అంతటి నరసింహ మృతుడి భార్యకు సమాచారం ఇవ్వడం జరిగింది మృతుని భార్య రజిత తన భర్త మరణం పై అనుమానాలు ఉన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేయడం తో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.



# పత్తి కొనుగోలు నిబంధనలు ఎత్తివేయాలి

**మోత్కూర్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పత్తి కొనుగోళ్లలో నిబంధనలు తొలగించి పత్తి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్, కొణతం యాకుబ్ రెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆన్లైన్ అని బుకింగ్ అని రైతులను ఇబ్బంది, పెట్టడం వలన మల్లి అదే మిల్లులో క్వింటాలుకు 6500 వందలు అమ్ముకొని 1500 వందలు, నష్టపోతున్నాడు. ఎకరానికి 7 క్వింటాలు అనడం సరికాదన్నారు. రైతు ప్రభుత్వం అంటే రైతులనుదగా చేయడమేనా అన్నారు. మంచిగా దిగుబడి వస్తే ఎకరాకు 10 నుండి 15క్వింటలపత్తి పండుతుంది. అలాంటప్పుడు. ఎకరానికి 7 క్వింటాలు అని పరిమితి పెట్టడం వలన రైతుమల్లి దళారుల చేతుల్లో మోసపోవాల్సి వస్తుంది అన్నారు. సగటున ఎకరానికి గత ప్రభుత్వం పెట్టినట్టు 12 క్వింటాల వరకు పరిమితి పెంచామని అన్నారు.



# గ్రామాల్లో మౌళిక వసతుల కల్పన ధ్యేయంఃనిడమనూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంకతి సత్యం



నిడమానూరు,నవంబర్ 22(ప్రజాజ్యోతి)

ఃగ్రామాల్లో మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ప్రజాప్రభుత్వం పని చేస్తుందని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం అన్నారు. శనివారంమండలంలోని సోమారిగూడెం గ్రామంలో స్పెషల్ డెవలప్మెంట్ నిధి నుంచి రూ. 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులకు నిడమనూరు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి,ముంగి శివమారయ్య,నర్సింగ్ విజయ్ కుమార్,జైపాల్ రెడ్డి ,మేరెడ్డి వెంకటరమణ, సోమవారిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు చెరక శ్రీను, సింగం చంద్రయ్య, సింగం నాగయ్య, చెగోని అంజయ్య,సుంకి బసప్ప, గుండెబోయిన రామలింగయ్య, బొడ్డు సత్యం, పోవాకు సత్తి, గ్రామ యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి.

ఆలేరు నవంబర్ 22 ప్రజా జ్యోతి

నవంబర్ 23వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ నందు తలపెట్టిన నూతన గ్రామ పాలన అధికారుల ఆవిర్భావ సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్క గ్రామ పాలనాధికారి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ పాలన అధికారులు గుర్రాల బాలకృష్ణ ,గోనెల యాదగిరి , కోరారు. శనివారం వారు మాట్లాడుతూ రెవిన్యూ ఉద్యోగుల సంక్షేమమే ద్వేగా నిరంతర కృషి మూలంగా మళ్ళీ రెవెన్యూ వ్యవస్థకు జీవబోసిన మన ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆశీస్సులతో గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపితం కోసం రెవెన్యూ కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం మిగిలిపోయిన రెవెన్యూ వ్యవస్థ సమస్యల పరిష్కారమే ద్వేయంగ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పాలన అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ,ఉపేందర్, సురేష్, ఇస్తారి, దశరథ, సరస్వతి ,శ్యామలత ,ప్రకాష్ మల్లేష్ రమేష్ పాల్గొన్నారు.



# మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**హాలియా లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ**

**అర్హత కలిగిన ప్రతి మహిళకి చీరలు అందిస్తాం**

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**

హాలియా,నవంబర్22(ప్రజా జ్యోతి)

మహిళ సాధికారతే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శనివారం హాలియా పట్టణంలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి హాజరై మహిళలకు చీరలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.ప్రగతి అనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పన్టిస్తుందని చెప్పారు.మహిళల పెంపొందించడానికి,కుటుంబ ఆర్థిక శ్రేయస్సును బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు



చేస్తోందని అన్నారు.ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఒక గొప్ప ముందడుగు అని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి మంది మహిళలకు ఉచితంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 65 వేలకు పైగా చీరలు మహిళలకు రేపటి నుంచి గ్రామాలలో పంపిణీ కి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి మహిళకు చీరలు తెలిపారు.ఇందిరమ్మ చీరలు తెలంగాణ సంస్కృతికి చిహ్నమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళల గౌరవం,సాంస్కృతిక గుర్తింపు మరింత వెలుగులోకి వస్తుందని అన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు,సౌకర్యం,మహిళాశక్తి క్యాంటీన్లు,గృహలక్ష్మి పథకంతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పెట్రోల్ బంకులు,సంభావన సంఘం మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలతో ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని







ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,డిపిఎం శ్రీనివాస్,పీసీసీ డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,అంకతి సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ లు కలసాని చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ యం రామ దుర్గా రెడ్డి,డీఈవో బిక్షపతి,పిడి రాజకుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎడవల్లి నరేందర్ రెడ్డి, చింతల చంద్రారెడ్డి,కాకునూరి నారాయణ గౌడ్,పిల్లి ఆంజనేయులు,అనుముల శ్రీనివాస్ రెడ్డి,బుచ్చిరెడ్డి,ఇరిగి పెద్దులు, రావుల రాంబాబు యాదవ్,రావుల పాల్గొన్నారు..

# సమాజం మార్పుకు రాజ్యాంగమే ఆయుధం

**మోత్కూర్ లో అంబేద్కర్ యువజన సంఘం కొత్త ఆడహక్ కమిటీ ఏర్పాటు**

**అంబేద్కర్ ఆశయాల పరిరక్షణ మా దారి సిహెచ్ అవిలయ్య**

మోత్కూర్ నవంబర్ 22(ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుకుని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే నేటి మన కర్తవ్యం మని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిఎచ్ అవిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం, మండల కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జ్ ఎర్రవెల్లి నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిఎచ్ అవిలయ్య, యాదాద్రి జోన్ కో ఆర్డినేటర్ జేరిపోతుల ఉపేందర్, రాష్ట్ర కార్యదర్శి పాలమాకుల జితేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. హరిప్రసాద్, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మోత్కూర్ మండల ఆడహక్ కమిటీ ఎన్నుకున్నారు, మండల కన్వీనర్ గా మెంటా నగేష్, కో కన్వీనర్ లు గా కుర్మటీ సైదులు, రాంపక నాగయ్య, ఎర్రవెల్లి మహేష్, ముఖ్య సలహాదారులుగా, మెంటా యాదగిరి, పల్లె బిక్షం లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కూరెళ్ల శ్రీరాముల, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టీ మోనేటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబెర్ తిరుమలేష్, గడ్డం లక్ష్మయ్య, వై. మహేష్, మందుల అవిలయ్య, కె. రాములు, బాల్నేముల రాములు, మెంటా రాజు, జి. వినోద్, ఎం.యాదగిరి, దాసరి యాదగిరి, జి. మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



# యువత చదువులోనే కాకుండా అన్ని రంగాలలో రాణించాలి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ నవంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

యువత చదువులోనే కాకుండా, సంస్కృతి, కళలలు, సాహిత్యం, పెయింటింగ్ రంగాలలో రాణించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ





ఆధ్వర్యంలో 2025- 26 జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను శనివారం ఆయన కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. యువతను ఉద్దేశించి జె సి మాట్లాడుతూ నేటి యువత తమ ప్రతిభను వెలికి తీసి దేశ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, స్వామి వివేకానంద ను





స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. యువత శక్తివంతంగా ఉంటే దేశం శక్తివంతంగా ఉంటుందని, మీ భవిష్యత్తును నిర్ణయించి శక్తి మీలోనే ఉందని, స్వామి వివేకానంద బోధనలు ప్రతి యువతలో దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచుతాయని అన్నారు. గమ్యస్థానం చేరుకునే దాకా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మీలో ఉన్న ఉత్తేజం దేశానికి, శక్తికి ప్రతిక కావాలని, యువత చదువులోనే కాకుండా సంస్కృతి, కళలలు, సాహిత్య రంగంలో రాణించాలని, వివేకానందుడు ప్రపంచానికి భారతీయ సంస్కృతి, విలువలు, యువత శక్తిని గుర్తు చేసిన మహానుభావుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ ల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజీ ప్రిన్సిపల్ ఉపేందర్, ఒకేషనల్ ప్రిన్సిపల్ రాకేంద్, నాగార్జున డిగ్రీ ఓపెన్ కళాశాల ప్రిన్సిపల్ బొజ్జ అనిల్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మనిషా సింగ్, బాలు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవం పెంచేలా ఇందిరమ్మ చీరలు పంపిణీకార్యక్రమం

## కోటిమంది మహిళలు కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

## శాసనసభ్యులుకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు, నవంబర్, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని,కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు..గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నామని లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుంది అందుకే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని మహిళలకు ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ హరీష్ రావు అంటున్నారని, మాట తప్పడానికి కారణం ఎవరు ఈ రాష్ట్రం అప్పుల పాలవడానికి కారణం ఎవరు మొదట మీరు చెప్పండని మహిళలను ప్రశ్నించారు..రిటైర్మెంట్ అయిన ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మీరు అధికారం లో ఉన్నప్పుడు చేసిన పాపాలకు ఈరోజు మేము అనుభవిస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర మొత్తం మీద చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఇవ్వాల్సిన బిల్లుల అప్పులు 40 వేల కోట్లని, వీళ్ళు చేసిన అప్పులకు ప్రస్తుతం కాంట్రాక్టర్లకు బిల్లులు రాలేని పరిస్థితి నెలకొందన్నారు..కెసిఆర్ టిఆర్ఎస్ వాళ్ళు చేసిన లూటి, మోసాలు, అవినీతి అధికార దుర్వినియోగం వల్ల ఈరోజు మనం బాధపడుతున్నప్పటికీ మహిళలు ఎవరు అధైర్య పడవద్దన్నారు. రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని గతంలో ఉన్న ప్రభుత్వమ్ వంద రూపాయల చీరలు ఇచ్చిందని ఇప్పుడు మహిళలు ఆత్మగౌరవంతో తలెత్తుకుని సంతోషంగా ఉండాలని ఎనిమిది వందల రూపాయల విలువ గల చీరలు పంపిణీ చేస్తున్నామన్నార 2014 నుండి బెల్ట్ షాపులు గ్రామాలలో విచ్చలవిడిగా తయారయ్యాయని దానికి కారణం కేసీఆర్ అని అన్నారు... మద్యపాన నిషేధానికి నిన్ను వ్యతిరేకం కాదని, కానీ పొద్దంతా మద్యం తాగే విధానానికి వ్యతిరేకం అని మరోసారి స్పష్టం చేశారు.. ఉదయం నుండి




సాయంత్రం వరకు పొద్దంతా పనిచేసుకొని సాయంత్రం పూట కొద్దిగా తాగాలే కానీ విచ్చలవిడిగా తాగొద్దని సూచించారు... ఇంటి యజమాని ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, కుటుంబం ఆరోగ్యం ఉన్నప్పుడే చదువు విషయంలో ఉద్యోగ విషయంలో వ్యాపారం విషయంలో రాణిస్తారని అన్నారు... ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభంశ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో శ్రీదేవి ,ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, ఇంచార్జ్ ఎమ్మార్వో నరేష్ , మరియు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న ,మహిళా సంఘాల గ్రూపు లీడర్లు పాల్గొన్నారు...

# దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు.

**చోరీ జరిగిన పది రోజుల్లోనే నిందితుడి అరెస్టు**

**మీడియా సమక్షంలో వివరాలు వెల్లడించిన దేవరకొండ సీఐ.**

**సిబ్బందిని అభినందించిన సీఐ వెంకటరెడ్డి..**

**దేవరకొండ నవంబర్ 22 ( ప్రజా జ్యోతి**

) దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప నగర్ లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లుగా దేవరకొండ సీఐ వెంకటరెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. పట్టణ సీఐ తెలిపిన వివరాలు ప్రకారం ఈనెల 11న దేవరకొండ అయ్యప్ప నగర్ లో నివాసం ఉంటున్న శరావత్ జబ్బర్ ఇంటిలో పట్టపగలు తాళం వేసిన ఇంట్లో చొరబడి సుమారు ఎనిమిది లక్షలు నగదు దొంగిలించడం జరిగిందని కేసు నమోదు కావడంతో ఏఎస్పీ మౌనిక ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టామన్నారు దొంగతనం చేసిన వ్యక్తిని సిసి ఫుటేజీ ఆధారంగా పోలీస్ బృందంగా ఏర్పడి వెంటనే గుర్తించి అతనిని అరెస్టు చేయడం జరిగిందని అన్నారు నిందితుడు వింజమూరు గ్రామానికి చెందిన పగిల్లా శివ, వయసు 23 గా గుర్తించారు.ఇతను పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని ఆన్లైన్ గేమ్స్ దురలవాట్లకు, వ్యసనాలకు అలవాటు పడి రాత్రి పగలు తేడా లేకుండా తాళం వేసిన ఇళ్లలో



చోరీలకు పాల్పడుతూ ఉంటాడని తెలిపారు ఇతని వద్ద నుండి 3లక్షల 68000 నగదు,5 గ్రాముల బంగారం మరియు కంప్యూటర్, సిపియు వస్తువులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు బాధితులైన వారికి కోర్టు ద్వారా వారికి న్యాయం జరిగేలా చేస్తానని పట్టణ సీఐ వెంకట్ రెడ్డి బాధితులకు భరోసా కల్పించారు. నిందితునికి కఠిన శిక్షలు పడేలా చూస్తానని తెలిపారు.చోరీ జరిగిన కొద్ది రోజుల్లోనే కేసును చేదించిన పోలీస్ సిబ్బందిని సిఐ వెంకట్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు నారాయణరెడ్డి,రాజు మరియు పోలీస్ సిబ్బంది సతీష్, అంజయ్య,సింహాద్రి,చాంద్ పాషా హరిబాబు,యాదయ్య చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా పాఠాలు బోధించాలి

**ఉపాధ్యాయుల బోధన పద్ధతులను సమీక్షించిన ఏఎంఓ**

**నాంపల్లి, నవంబర్ ,22(ప్రజా జ్యోతి):**



మండల కేంద్రంలోని స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అకాడమిక్ మానిటరింగ్ అధికారి రామచంద్రయ్య హాజరై ప్రభుత్వ ఉపాధ్యాయులు అవలంబిస్తున్న బోధన మెళుకువలు, పద్ధతులను సమీక్షించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యా విధానంలో మారుతున్న లక్ష్యాలకు అనుగుణంగా బోధన సామర్థ్యాలు నైపుణ్యాలను పెంపొందించాలని అన్నారు. ఆటపాటలతో కూడిన విద్య, సృజనాత్మక బోధన సామాగ్రిని ఆసక్తికరంగా ఉండేలా చూడాలి. ప్రణాళికాబద్ధమైన బోధన చేపట్టాలన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశంలోని పాఠాలు అర్థమయ్యేలా వివరిస్తూ సంపూర్ణమైన జ్ఞానం కలిగించేందుకు విద్యార్థులకు ఇష్టమైన పద్ధతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కే మల్లికార్జున్ రావు, ముష్టిపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వివరాలు నీ భద్రతేం సైబర్ మోసాలపై పోలీసుల హెచ్చరిక

కోదాడ టౌన్,నవంబర్ 22 (ప్రజా జ్యోతి):

వివరాలు%ౌ% నీ భద్రతే ం సైబర్ మోసాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీనరసింహ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ ప్రతాప్ లింగం ఆదేశాల మేరకు కోదాడ రూరల్ పోలీసులు శనివారం కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట నెమలిపురి గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ గోపాల్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్ ప్రమాదాలు, షీ టీమ్స్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. విద్యార్థులు మొబైల్ ఫోన్, సామాజిక మాధ్యమాలను జాగ్రత్తగా వినియోగించాలని, బ్యాంకు ఖాతా సంఖ్యలు, పిన్ నంబర్లు, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సందేశాల్లో వచ్చే అనుమానాస్పద లింకులు తెరవొద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే 1930 కు, వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. మహిళలు, బాలికలపై వేధింపులు జరిగితే సూర్యాపేట షీ టీమ్ నెంబరు 8712686056 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. యువత చెడు స్నేహాలు, మత్తు పదార్థాలు, అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు తెలిపారు. తరువాత పోలీసుల కళాబృందం పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల్లో చైతన్యం నింపింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీరామ్, ఏఎస్ఐ మల్లయ్య, ప్రధాన కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుళు శ్రీనివాసరావు, రామ్‌నరసయ్య, కళాబృంద సభ్యులు యల్లయ్య, గోపయ్య, చారి, సత్యం, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాలల్లో వికాసానికి నేస్తం ఫౌండేషన్ కృషి ప్రశంస నీయం

**పిల్లల్లోని ప్రతిభా పాఠవాలకు బాలోత్సవ్ లు**

**బాలల తోనే దేశ భవిష్యత్తు**

**బాలల్లో సర్వోతాభివృద్ధికి కృషి చేస్తా**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి**

**విద్యా రంగం లో, పీఆర్టీయూ యూనియన్ లో బజ్జూరి నర్సిరెడ్డి పేరు చిరస్మరణీయం**

**కేక పుట్టించిన నేస్తం ఫౌండేషన్ బాలోత్సవ్**

**సాంస్కృతిక, విద్యా సంబంధ కార్యక్రమాల్లో పోటా పోటీగా పాల్గొన్న విద్యార్థులు**

**బాలోత్సవ్ బహుమతుల ప్రధానోత్సవం లో హాజరైన పీ ఆర్టీయు అగ్ర నాయకత్వం**

**కోదాడ టౌన్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):**



బాలల్లో వికాసానికి నేస్తం ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయం అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు పి ఆర్ టి యు నాయకుడు స్వర్గీయ బజ్జూరి నర్సిరెడ్డి జ్ఞాపకార్థం నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలోత్సవ్ ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. బాలోత్సవ్ లో నిర్వహించిన విద్యాసంబంధ కార్యక్రమాలతో పాటు



సాంస్కృతిక కార్యక్రమాలతో బాలల్లో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభాపాటవాలు వెలువడతాయన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యల పరిష్కారం తో పాటు బాలల వికాసానికి, బాలల హక్కుల రక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని బాలల తోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కళాంగా రంగాల్లో రాణించి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు బజ్జూరి నర్సిరెడ్డి విద్యారంగంలో, పిఆర్టీయూ సంఘంలో చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బజ్జూరి కుటుంబం నర్సిరెడ్డి పేరుతో బాలల వికాసానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. నేస్తం ఫౌండేషన్ బాలల చైతన్య కార్యక్రమాలతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుస్తుంది అన్నారు. అనంతరం గత రెండు రోజులుగా పోటాపోటీగా జరుగుతున్న విద్యాసంబంధ, సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్న పలు పాఠశాలల విజేతలకు బహుమతులు అందజేసారు. ఓటమి చెందిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా మళ్లీ వచ్చే బాలోత్సవ లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేయాలి



అన్నారు. నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు పప్పుల వీరబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. పి ఆర్డీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ బాలల ను ప్రోత్సహించే కార్యక్రమాలు విద్యారంగా అభివృద్ధికి ఎంతో దోహదపడతాయన్నారు. కాగా గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు క్విజ్ వ్యాసరచన, పాటల పోటీలు, ఉపన్యాస సాంప్రదాయ నృత్యాలు, చిత్ర లేఖనం, విచిత్ర వేషధారణ జానపద నృత్యాలు ఏకపాత్రాభినయం వంటి పోటీల్లో విద్యార్థులు పోటాపోటీగా పాల్గొన్నారు నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు పప్పుల వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు ఆడిట్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేల సీతారామయ్య మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి ఏమి ఓ సలీం షరీఫ్ పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జితేందర్ రెడ్డి తీగల నరేష్ మాజీ ఎంఈఓ ఓరుగంటి రవి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, నేస్తం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సాది లక్ష్మీనారాయణ పిఆర్టియు జిల్లా కార్యదర్శి కితా వెంకటేశ్వర్లు దాతలు బంజి బజ్జూరి భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఖానాపురంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం

## గురు స్వామి కొండపల్లి మురళీకృష్ణ వాసు



**అనంతగిరి ,నవంబర్ 22 (ప్రజాజ్యోతి):**

అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన(మాలధరించిన ) స్వా ములు 20మంది పీఠం ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించుకొని చప్పట్లతో పాటలతో అయ్యప్పను స్మరించుకుంటూ భజన కార్యక్రమంలో అయ్యప్పలు పీఠం దగ్గర పండగ వాతావరణంలా 41 రోజు దీక్షను పూర్తి చేసుకొని నవంబర్ 22న శనివారం ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలలు వేస్తూ నేటి వరకు అయ్యప్ప స్వాములకు గురు స్వామిగా సేవ చేస్తున్నానని అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు 41 రోజు ముగించుకొని మాల ధారణ స్వాములకు ఇరుముడి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినదని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిన వారిపై అయ్యప్ప కరుణ కటాక్షం ఉంటాయని వారిపై అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎప్పటికి ఉంటాయనికోరారు. ఈ కార్యక్రమంలో దీక్ష చేపట్టిన స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరెల పంపిణీ పారదర్శకంగా చేపట్టాలి

## - సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ,నవంబర్ 22, ( ప్రజాజ్యోతి ):**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఇందిరమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు ఇలాంటి తప్పిదాలు లేకుండా పారదర్శకంగా చేపట్టాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు గ్రామ సంఘాల ప్రాతిపదికన సంఘంలోని సభ్యులతో పాటు, సభ్యులు కానీ వయోజనులైన మహిళలందరికీ పంపిణీ చేసేందుకు 55,945 చీరలను అందించినట్లు తెలిపారు. అడవిదేవులపల్లి మండలానికి 5397, దామరచర్ల మండలానికి 13,055, మాడుగుల పల్లి మండలానికి 9880, వేములపల్లి మండలానికి6792, మిర్యాలగూడ మండలానికి20851 చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళాభివృద్ధి కొరకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో సత్యనారాయణశర్మ, మిర్యాలగూడ తహశీ ల్దార్ ఎస్ సురేష్ కుమార్, డిప్యూటీ తాహాసిల్దార్ ప్రవీణ్ కుమార్,ఆర్ఐ కృష్ణయ్య, డిపిఎం ఎన్. సోమయ్య, ఏపీఎంలు గుంటి దిలీప్ కుమార్, కృష్ణమూర్తి, నిజాముద్దీన్, మధు, జానకి, సీసీలు వినీల, హైమావతి, తదితరులున్నారు.

# ధాన్యం కోసం నిఘా పెడితే... ఇసుక లారీలు దొరికాయి

## 7 అక్రమ ఇసుక లారీలను పట్టుకున్న వాడపల్లి పోలీసులు

**దామరచర్ల, నవంబర్ 22,( ప్రజాజ్యోతి ):** దామరచర్ల మండలంలోని వాడపల్లి అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ఆంధ్రప్రదేశ్ నుండి అక్రమంగా హైదరాబాద్కు తరలిస్తున్న ఏడు ఇసుక లారీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఇతర రాష్ట్రాల ధాన్యం తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా సరిహద్దు ప్రాంతంలో పోలీసులు ఇంటిగ్రేటెడ్ చెక్పోస్ట్ ను ఏర్పాటు చేసి రేయింబవళ్లు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్లోని పల్నాడు ప్రాంతం నుండి ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా హైదరాబాద్ కు తరలి వెళుతున్న ఇసుక లారీలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



# ఘనంగా పబ్బు రాజు గౌడ్ - అరుణ దంపతుల పెళ్లిరోజు వేడుకలు

## దేవాలయాలలో పూజలు, అన్నదానాలు

**చౌటుప్పల్, నవంబర్ 22 ( ప్రజా జ్యోతి ) :**

కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి, మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్ - అరుణ దంపతుల 28వ వివాహ వార్షికోత్సవ వేడుకలను చౌటుప్పల్ పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవాలయాలలో రాజు గౌడ్ దంపతుల పేరు మీద ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి కేకులను కట్ చేశారు. అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని వలిగొండ రోడ్డు లో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప మాలదారులకు అన్నదానం చేశారు. కేక్ ను కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. పట్టణంలోని శ్రీ పుణ్యలింగేశ్వర స్వామి దేవాలయంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మానాన్న అనాథల పుణ్యక్షేత్రంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అనాథలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీ సత్య దేవా సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేసి





మిఠాయిలను పంపిణీ చేశారు. అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, అయ్యప్ప దేవాలయం అధ్యక్షుడు కాంసెట్టి భాస్కర్, నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, పాశం సంజయ్ బాబు, కొయ్యడ సైదులు గౌడ్, బొడిగె బాలకృష్ణ,,కంచరకుంట్ల రామిరెడ్డి, ఊడుగు రమేష్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, దేప రాజు, పస్తం గంగారాములు, గుర్రం వెంకటేశం, కాంశెట్టి చంద్రశేఖర్, పబ్బు శ్రీకాంత్, బొంగు శ్రీను, ఊదరి నరసింహ, వర్కాల కుమార్, ఎండి ఎజాస్, అయ్యప్ప మాలదారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పురుగుల మందు డబ్బాతో వృద్ధురాలి నిరసన

**ఆస్తి గుంజుకుని ఇంటి నుంచి గెంటేసిన కొడుకు**

**అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆరోపణ**

**మిర్యాలగూడ, నవంబర్ 22,( ప్రజాజ్యోతి ):**



నవ మాసాలు మోసి కనిపెం చిన కొడుకు.. ఆస్తి గుంజుకుని వృద్ధురాలైన తల్లిని ఇంటి నుండి గెంటివేశాడు.. ఈ విషయంపై తొమ్మిది నెలల క్రితమే అధికారులకు ఫిర్యాదు చేయగా వృద్ధుల సంరక్షణ చట్ట ప్రకారం తీర్పు ఇచ్చినప్పటికీ.. అధికారుల ఆదేశాలను లెక్క చేయని కుమారుడు మృదురాలని ఆదరించకపోగా శారీరకంగా మానసికంగా హింసిస్తున్నాడంటూ.. పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు సరైన రక్షణ కల్పించడం లేదంటూ విస్కు చెందిన మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు ఉప్పుతల సుగుణమ్మ శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పురుగుల మందు డబ్బాతో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారుడైన ఉప్పుతల ధర్మారావు తన పేరిట ఉన్న 1.10 ఎకరాల వ్యవసాయ భూమిని సాగు చేయనీయకుండా అడ్డుకుంటున్నాడని, ఇంటిలో ఉండకుండా గెంటివేస్తున్నాడంటూ తొమ్మిది నెలల క్రితం అధికారులకు ఫిర్యాదు చేయడంతో పోయే వృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం కుమారుడిని పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు వ్యవసాయ భూమి వృద్ధురాలే సాగు చేసుకునేటట్లు, ఇంటిలో ఓ గదిని ఆమెకు కేటాయించేటట్లు, ఆమెపై ఇలాంటి దుర్భాషలు దాడులు చేయకుండా కట్టుదిట్టమైన కట్టడి చేస్తూ తీర్పు ఇచ్చారు. అయినప్పటికీ అధికారుల ఉత్తర్వులను పెడచెవిన పెట్టిన కుమారుడు తిరిగి యధావిధిగా తనను నిరాదరణకు గురి చేస్తున్నాడు అంటూ ఫాలుగా అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. అధికారులు చెప్పినప్పటికీ తన కుమారుడు వైఖరి మార్చుకోవటం లేదని, మాటిమాటికి ఫిర్యాదు చేయడంతో అధికారులకు పట్టించుకోవడంలేదని, తన బ్రతుకు దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది. అక్కడి చేరుకున్న తహసిల్దార్ సురేష్ కుమార్ రూరల్ సిఐ పిఎన్ డి ప్రసాద్ గ్రామానికి వచ్చి పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించింది.

# బిసి రాజ్యాధికార సమితి కొండమల్లెపల్లి మండల అధ్యక్షుడిగా సిలివేరు శ్రీధర్ నియామకం

**కొండమల్లెపల్లి,నవంబర్ 22,(ప్రజాజ్యోతి):**



తాజాగా జరిగిన దేవరకొండ నియోజకవర్గ సమావేశంలో బిసి రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడిగా కొండమల్లెపల్లి మండల కేంద్రానికి చెందిన సిలివేరు శ్రీధర్‌ను కమిటీ కన్వీనర్ కర్ణకంటి కిరణ్ నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, బిసి జేఏసీ జిల్లా కన్వీనర్ కర్నాటి యాదగిరిగారికి కృతజ్ఞతలు తెలిపారు. బిసిల హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమం కోసం బిసి వర్గాలన్నింటిని ఐక్యపరిచి పోరాడేందుకు కట్టుబడి ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రజనీకాంత్, బొడ నాగరాజు యాదవ్, గుండూరి రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యు నుండి చందర్ రావు బహిష్కరణ

**పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి**

**కోదాడ టౌన్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):**



పి.డి.ఎస్.యు ప్రణాళిక, నిబంధనవాళికి బిన్నంగా వ్యవహరిస్తూ నిర్మాణ ఉల్లంఘన చర్యలకు పాల్పడుతున్న పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రావు ను పి.డి ఎస్.యు బాధ్యతల నుంచి బహిష్కరిస్తున్నట్లు పుల్లూరి సింహాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లా లో జరిగిన విలేకరుల సమావేశంలో పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నటువంటి చంద్రావు ఒంటెద్దు పోకడలను అనుసరిస్తూ, క్రమశిక్షణను పాటించకుండా పి.డి.ఎస్.యు విధానాల కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ, నిర్మాణ ఉల్లంఘన చర్యలకు పాల్పడుతున్నందున పి.డి ఎస్.యు ప్రధాన బాధ్యతల నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. తన పద్ధతులు మార్చుకోవాలని జిల్లా కార్యవర్గం గత కొంతకాలంగా సూచించిన తన పద్ధతులో మార్పు రావడం లేదు. పిడిఎస్యు మహాసభల షెడ్యూల్ వచ్చినప్పటినుండి తన ధోరణులు సరిగ్గా లేవని అన్నారు. పి.డి.ఎస్.యు బాధ్యతల నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: ఎంఎజియు ఏసీఓఈ లక్ష్మీప్రభ

**కొండమల్లెపల్లి,నవంబర్ 22,(ప్రజాజ్యోతి):**

డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కు తావులేకుండా కచ్చితమైన విధానంలో నిర్వహించాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అదనపు పరీక్ష నియంత్రణాధికారి (ఏసీఓఈ) లక్ష్మీప్రభ సూచించారు. శనివారం స్థానిక శ్రీక్రాంతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆమె సందర్శించి పరీక్షల నిర్వహణపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరీక్షా పత్రాలను సమయానికి డౌన్‌లోడ్ చేసి, విశ్వవిద్యాలయం జారీ చేసిన నిబంధనల ప్రకారం పరీక్షలను నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మౌలిక వసతులను కూడా ఆమె పరిశీలించారు. పరిశీలన కార్యక్రమంలో సిట్టింగ్ స్క్వాడ్ సతీష్, శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, ఏవో యర్రమాద గోవర్ధన రెడ్డి, నరేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 29న, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం

**మిర్యాలగూడ, నవంబర్ 22,( ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు ఈనెల 29న నల్లగొండ పట్టణం లోని లెక్చరర్స్ భవన్లో నిర్వహించనున్నామని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్ శనివారం తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగాటిఆర్జిఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగల మధ్య వైశమ్యాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న కొంతమంది కుహన గిరిజన నాయకులుచూస్తున్నారని,వారి కుట్రల వెనకాల ప్రస్తుత ప్రభుత్వంలోని పెద్దలు కూడా ఉన్నారని వారి బండారం బయటపెట్టేందుకు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం గిరిజన చైతన్య యాత్రలను నిర్వహించి గిరిజన తెగల మధ్య వచ్చినటువంటి అశాస్త్రీయ వైరుధ్యాలను తొలగించి రాష్ట్రంలోని గిరిజన తెగల మధ్య ఐక్యత సాధించడం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నల్లగొండ జిల్లా కేంద్రంలో టి ఆర్ జి ఎస్ రాష్ట్ర విస్తృత సమావేశంనిర్వహిస్తున్నారని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్, గిరిజన నాయకులు రమేష్ నాయక్,అశోక్ నాయక్ శీను నాయక్, సైదా నాయక్,నాగ నాయక్, వస్రం నాయక్,అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# దంత సమస్యలకు ప్రత్యేకమైన చికిత్స

## అధునాతన సదుపాయాలతో సృజన డెంటల్ హాస్పిటల్ డాక్టర్లు సృజన వంశీకృష్ణ

నలగొండ నవంబర్ 22 (ప్రజా జ్యోతి)



దంత సమస్యలకు మంచి అద్భుతమైన చికిత్స అందిస్తామని



సృజన డెంటల్ హాస్పిటల్ డాక్టర్లు సృజన,వంశీకృష్ణ లు పేర్కొన్నారు.శనివారం కీర్తి హాస్పిటల్ సమీపంలో నూతన డెంటల్ హాస్పిటల్ ను డాక్టర్ పుల్లారావు అనితారాణి రమేష్ కుమార్ లతో కలిసి వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దంత సమస్యలలో దంత క్షయం, (కావిటీలు),చిగుళ్ల వ్యాధులు, పంటి నొప్పి,దంతాలు ఊడిపోవడం వంటివి సాధారణమైనవన్నారు.ఈ సమస్యలకు సరైన దంత శుభ్రత పాటించకపోవడం, ఆహారపు, అలవాట్లు, ధూమపానం, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయన్నారు. ప్రతిరోజు బ్రష్ చేయడం,ఫ్లాస్ చేయడం క్రమం తప్పకుండా దంతవైద్యుడిని సంప్రదించాలని చెప్పారు.సాధారణంగా దంత సమస్యలు దంత క్షయం నోటిలోని చక్కెరలను ఆమ్లాలుగా మార్చినప్పుడు ఇది ఏర్పడుతుందని,ఇది దంతాలను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. దుర్వాసన,దంతాలపై నల్ల మచ్చలు,పంటి నొప్పి, చిగుళ్ల వ్యాధి,చిగుళ్ల వాపు, ఇన్ఫెక్షన్‌కు గురి కావడం జరుగుతుందని తెలిపారు. సృజన డెంటల్ హాస్పిటల్ లో చక్కటి అదునాతన వైద్య పరికరాలతో చికిత్స అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వసంతకుమారి డాక్టర్ ఇమ్మానియేల్ డాక్టర్ ఇందిరా మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

పెన్ పహాడ్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):



మండల పరిధిలోని గాజుల మల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకూరి అంజయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు దేవిరెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈనెల 26 నుంచి 28 వరకు పెద్దపల్లి జిల్లా ధర్మపురం మండలం నంది మేడారం గ్రామం లో జరుగుతున్న ఉమ్మడి నల్లగొండజిల్లా రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాజుల మల్కాపురం విద్యార్థులు ఎం నందిని,ఎన్ నిఖిల్, ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం హర్షించదగ్గ విషయమన్నారు.ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించారు.

# అక్రమంగా ధాన్యమును మిల్లుకు తరలించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి

రామన్నపేట నవంబర్ 22 ప్రజా జ్యోతి

అక్రమంగా ధాన్యమును మిల్లుకు తరలించిన వ్యక్తులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి కోరారు.శనివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో వారు విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం నాడు రామన్నపేట మండలంలోని తుమ్మల గూడెం పిఏసిఎస్ సెంటర్లోని ధాన్యాన్ని పిఏసిఎస్ సెంటర్ మార్కెట్ ఇన్చార్జిగా ఉన్న వ్యక్తిని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మండడి విద్యాసాగర్ రెడ్డి బెదిరించి ధాన్యాన్ని సీరియల్ లేకుండా తరలించారు. మండడి సాగర్ రెడ్డి తనఇంటి దగ్గర ధాన్యం పోసుకొని బినామీ పేరు మీద ధాన్యాన్ని లారీ లోడ్ చేసి స్థానిక రైస్ మిల్లుకు పంపించడం జరిగింది. దీంతో స్థానిక రైతులు గుర్తించి సంబంధిత అధికారులకు మరియు పిఏ సిఎస్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులు మరియు స్థానిక రైతులు పై బిఆర్ఎస్ నాయకులు మాకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అండదండలు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడుతూ గ్రామంలో కరెంటును కూడా బంద్ చేయించి ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడం జరిగిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన మాదిరిగా చేస్తే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం సహించదని అన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, పున్న రమేష్, పున్న జగన్మోహన్,పూస బాలకిషన్, గోదాసు పృథ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, గుత్తా నర్సిరెడ్డి, మేడి రవి, పెద్దగోని వెంకటేశం,పిట్ట వెంకట్ రెడ్డి, రామిని రమేష్, బొడ్డు సురేందర్రావు, ఎండి జమీరుద్దీన్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు సన్మానం

చండూరు నవంబర్ 22(ప్రజా జ్యోతి)



చండూరు బంగారిగడ్డ గ్రామంనకు చెందిన సుంకరి కృష్ణ, యాదమ్మల కుమారుడు సుంకరి మహేష్ గాంధీజీ విద్యాసంస్థలలో పదవ తరగతి వరకు చదివి ఇటీవల అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం పొంది, జనగామ ఆర్టిఏ ఆఫీస్ నందు విధులు నిర్వహిస్తున్న సందర్భంగా స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు సుంకరి మహేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తండ్రి ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తూ, కష్టపడి చదివించాడని, గ్రామీణ ప్రాంతంలో ఉండి, మంచి ఉద్యోగం సాధించిన సుంకర మహేష్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఇన్చార్జి ప్రిన్సిపల్ కందుల కృష్ణయ్య, పాలకూరి కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధిష్ఠానం ఉదార నిర్ణయం ు దళిత నాయకుడికి డిసిసి అధ్యక్ష పదవి

## డిసిసి అధ్యక్షుడిగా గుడిపాటి నరసయ్య

తుంగతుర్తి, నవంబర్ 22,(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ మరోసారి ఉదార నిర్ణయం తీసుకుంది. పార్టీ విధేయుడిగా, ప్రజలమధ్య విశ్వాసాన్ని సంపాదించిన దళిత నాయకుడికి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్ష పదవిని కట్టబెట్టింది. ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రకటించిన జిల్లా అధ్యక్షుల నియామకాల్లో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా దళిత సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య ను నియమించింది.ఈ నిర్ణయంతో జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆనందం నెలకొంది. పార్టీకి అండగా నిలిచి, ప్రతి ఉద్యమంలో ముందుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు కేంద్ర, రాష్ట్ర హైకమాండ్ ఆయనను ఈ కీలక పదవికి ఎంపిక చేసినట్టు సమాచారం.స్థానిక నాయకులు అభినందనలు తెలుపుతూ, "కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉంటుందన్నారు. దళిత నాయకుడికి ముఖ్య పదవి ఇవ్వడం ఆ విలువలకు ప్రతీక" అని పేర్కొన్నారు.డిసిసి అధ్యక్షుడిగా జిల్లాలో పార్టీ బలోపేతం, యువతకు ప్రోత్సాహం, గ్రామస్థాయి సమస్యల పరిష్కారంలో విశేషంగా పనిచేస్తానని ఈ సందర్భంగా నరసయ్య ప్రకటించారు.



# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన సన్షైన్ విద్యార్థులు




**చండూరు నవంబర్ 22(ప్రజా జ్యోతి)**

ఇటీవల నకిరేకల్ జరిగిన ఇంటర్ స్టేట్ షోటోకాన్ స్టేట్ లెవెల్ చాంపియన్షిప్ పోటీలలో స్థానిక సన్ షైన్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఫిదియాన్ ఎనిమిదవ విభాగంలో గోల్డ్ మెడల్, సౌద్ ఏడవ విభాగంలో గోల్డ్ మెడల్, విగ్నేష్ 6వ విభాగంలో గోల్డ్ మెడల్ మరియు ఐదవ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈరోజు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరాటేలో ప్రతిభ చాటిన ముగ్గురు విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న గారు మెమొంటో అందించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటే ద్వారా శారీరిక దారుఢ్యం మరియు దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత పెంపొందించుకోవచ్చునని, క్రమశిక్షణ అలవర్చుకోవడం ద్వారా ఉత్తమ భావి భారత పౌరులుగా ఎదగవచ్చునని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడంలో కరాటే శిక్షణ కీలకమని అన్నారు. సమాజంలో చదువుతోపాటు బహుముక ప్రజ్ఞాశీలులై ఉండడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మగారు, వినయ్, లతీఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

కొండమల్లేపల్లి, నవంబర్ 22,(ప్రజాజ్యోతి):

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్లో శుక్రవారం నాడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, శివయ్య స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిమయంగా పూజలు చేశారు. కార్యక్రమం సందర్భంగా భజనలు, హరినామ సాంకీర్తనలతో యావత్ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగిపోయింది. స్థానిక హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి గురు స్వాములు సత్యనారాయణ, ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అయ్యప్ప మాలధారులు, స్థానిక ప్రజలు భక్తులు ముఖ్య పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మారుమోగించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.



# బీసీలకు విద్యా,ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి





## రాజ్యాంగ సవరణ కోసం కాంగ్రెస్, బీజేపీలు చిత్తశుద్ధితో పనిచేయాలి

## బీసీ జె ఏ సి చైర్మన్ మున్నాస ప్రసన్నకుమార్



**నల్గొండ నవంబర్ 22 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా కేంద్రంలో నల్గొండ జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో కులసంఘాలఅన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ నాయకులు శనివారం భవిష్యత్ కార్యచరణ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా బీసీ జె ఏ సి చైర్మన్ మున్నాస ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి దేశంలో ఉన్న యాభ శాతం రిజర్వేషన్ పరిమితి ఎత్తివేయాలని అందుకు రాజ్యాంగ సవరణ కోసం కాంగ్రెస్ బీజేపీలు చిత్తశుద్ధితో ప్రయత్నించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆయా పార్టీలను బీసీ వ్యతిరేక పార్టీలుగా ప్రకటిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసిపార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టేలా కేంద్ర పై ఏర్పాటుచేసిఒత్తిడి తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారుఈ సమావేశం అనంతరం నూతనంగా ఎన్నికైన జాక్ చైర్మన్ మున్నాస ప్రసన్నకుమార్ ను సన్మానించారుఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సన్మానించారుదుడుకు లక్ష్మీనారాయణ జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షులు చీర పంకజ యాదవ్ మిరియాల యాదగిరి విద్యార్థి జేఏసీ జిల్లా చైర్మన్ జనార్దన్ గౌడ్ మైనార్టీ జేఏసీ జిల్లా చైర్మన్ అబ్దుల్ ఖదీర్ ప్రధాన కార్యదర్శి గజ్జి అజయ్ గజ్జియాదవ్ మార్గం సతీష్ చిలక రాజురామకృష్ణ కోఆర్డినేటర్ చెన్నూరు భరద్వాజ్ యాదవ్ సంయుక్త కార్యదర్శి అనంత నాగరాజ్ గౌడ్ విజయ్ కన్వీనర్లు కర్నాటి యాదగిరి తలారి యాదగిరి పగిళ్లసైదులు, టౌన్ జేఏసీచైర్మన్ పుట్ట వెంకన్న గౌడ్ ,వైస్ చైర్మన్ చెన్నూరు రాజు, అంబటి శివ బాతుగా టౌన్ జేఏసీసతీష్ యాదవ్ పులిపాటి జీవన్ యోగానంద రమేష్ గౌడ్ గొరిల్లా విజయ్ కుమార్ గుండు వెంకటేశ్వర్ లు ,సింగం లక్ష్మీనారాయణ, పక్కతట్ల వెంకన్న, యాదవ్, తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ల నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించాలి

**నల్లగొండ , నవంబర్ 22 ( ప్రజా జ్యోతి)**

కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ల అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు లేబర్ కోడ్ అమలు నోటిఫికేషన్ రద్దు చేయాలని నల్ల జెండాలతో బేవరేజస్ కార్పొరేషన్ గోదాం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020), వృత్తిపరమైన భద్రతా, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (2020) నవంబర్ 21, 2025 నుండి అమలు చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియు పూర్తిగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు, గరిష్ట లాభాల కోసం చేసిన నష్టదాయక నిర్ణయాన్ని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని అన్నారు.కార్మిక నిబంధనలను, సంక్షేమాన్ని తుంగలో తొక్కి, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్లు బిజెపి ప్రభుత్వం తెచ్చిందని ఆరోపించారు. ఆత్మనిర్భర్ పేరుతో బిజెపి ప్రభుత్వం బరితెగించి ఈ చర్యను తీసుకున్నది. 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా 2020 నుండి 2025 జూలై 9 దేశవ్యాప్త సమ్మె వరకు 5 సం?ల పాటు సమ్మెలు, ఉద్యమాల్లో కోట్లాది కార్మికుల నిరసనలను పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. నవంబర్ 13న ఢిల్లీలో జరిగిన కేంద్ర కార్మిక సంఘాలు లేబర్ కోడ్స్ అమలును నిలిపివేయాలని కోరారు ఈ స్థితిలో 21-11-2025 లేబర్ కోడ్ల అమలుకు రూల్స్ నిర్ణయించడం యాజమాన్యాల దోపిడీకి అంతే లేకుండా పోతుంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని యావత్ కార్మికులు సమరశీల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు కోరుతున్నది. కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, పట్టణ నాయకులు గంజి రాజేష్, ఆవుల అనురాధ, బేవరేజస్ హమాలి యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు వెంబడి వెంకన్న ,వనపర్తి సోములు ,ఉపాధ్యక్షులు నల్లబోతు మధుసూదన్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రజెండా ముద్దుబిడ్డ కొండమీది రాములు

## రాములు అకాల మరణం వారి కుటుంబానికి పార్టీకి తీరని లోటు

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



పెన్ పహాడ్ మండలం నవంబర్ 22 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ కొండమీది రాములు సంతాప సభ మడ్డి అంజిబాబు అధ్యక్షన జరిగింది. ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ రాములు చిన్నతనం నుండి ఎర్రజెండా పట్టి పేదల పక్షాన పోరాడుతూ వ్యవసాయ కార్మికులు, రైతాంగ సమస్యల పైన నిరంతరం పోరాటం చేసినటువంటి నాయకుడు రాములు అని ఆయన అన్నారు ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ఎర్రజెండా తప్ప మరొకటి కాదని నమ్మిన కామ్రేడ్ రాములు వారి ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ ఎర్రజెండా పక్షాన ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన అకాల మరణం వారి కుటుంబ సభ్యులకు సిపిఎం పార్టీకి తీరనిలోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, కోట గోపి. మట్టపల్లి సైదులు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు. ధనియాకుల శ్రీకాంత్. పల్లె వెంకట్ రెడ్డి, ముత్యాల సైదులు, వట్టెపు సైదులు, మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు .సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ. చినపంగి నరసయ్య కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు. మాజీ సర్పంచి గుర్రం గోపాల్ రెడ్డి. నెమ్మాది లక్ష్మి. చిన్నపంగి లచ్చయ్య. గోపి రమణయ్య పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో యువతా మేలుకో ఫౌండర్ చాట్లపల్లి పురుషోత్తం తో కలిసి యాంటీ డ్రగ్స్ క్యాంపెన్ కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన యువతా మేలుకో యాంటీ డ్రగ్స్ క్యాంపెన్ లో భాగంగా మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలు విక్రయించే వారి వివరాలు తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలు, గంజాయి తల్లిదండ్రులు పర్యవేక్షించాలని తెలిపారు.

# గొప్ప మానవత్వం చాటుకున్న పోలీసులు

**నల్లగొండ , నవంబర్ 22 ( ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రత్యేక పోలీస్ 12 వ బెటాలియన్‌కు 13 సంవత్సరాల కాలంగా కాంట్రాక్ట్ దోబీ గా పనిచేస్తూ ఇటీవల గుండెపోటుతో





మరణించిన యస్. చంద్రయ్య కుటుంబానికి బెటాలియన్ సిబ్బంది అందరూ కలిసి రూ. 1,95,450 సహాయాన్ని అందించారు. ఈ మొత్తం సహాయాన్ని కమాండెంట్ కె. వీరయ్య చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ.. చంద్రయ్య గత 12 సంవత్సరాలుగా అందరితో కలిసిపోయి, బెటాలియన్ కు మంచి సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. కమాండెంట్ కె. వీరయ్య మాట్లాడుతూ, “మా బెటాలియన్‌లోని సిబ్బంది ఎవరికి ఏ ఆపద వచ్చినా ఒక కుటుంబంలా అందరూ కలిసి సహాయం చేయడం నాకు చాలా గర్వంగా ఉంది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మనం అంతా ఒక్కటిగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తాయి” అని అన్నారు. చంద్రయ్య భార్య మాట్లాడుతూ, ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని, ఇలాంటి సమయంలో అందరూ నిలబడి సహాయం చేసినందుకు ఈ బెటాలియన్ కు మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు సి. హెచ్. ఆంజనేయ రెడ్డి, నర్సింగ్ వెంకన్న, ఆర్ ఐ లు మరియు అర్ ఎస్ ఐ లు బెటాలియన్ సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**కొండమల్లేపల్లి, నవంబర్ 22,(ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో శుక్రవారం నాడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, శివయ్య స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిమయంగా పూజలు చేశారు. కార్యక్రమం సందర్భంగా భజనలు, హరినామ సాంకీర్తనలతో యావత్ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగిపోయింది. స్థానిక హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి గురు స్వాములు సత్యనారాయణ, ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అయ్యప్ప మాలధారులు, స్థానిక ప్రజలు భక్తులు ముఖ్య పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు “స్వామియే శరణం అయ్యప్ప” నినాదాలతో మారుమోగించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.



